# ఘనంగా గోదాదేవి కల్యాణం

**గంపలగూడెం, జనవరి14, ప్రభాతవార్త:** ధనుర్మాసోత్సవాల్లో చివరిరోజైన బుధవారం గంపలగూడెం మండలం లోని పలు దేవాలయాల్లో గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా జరిపారు. నెమలి శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో తెల్లవారుఝామున 5 గంటలకు సుప్రభాత సేవ, అభిషేకం, సహస్రనామ పూజలు, గోదాదేవి సేవాకాలం, పాశుర పఠనం, బాలభోగ నివేదనం అనంతరం రంగనాయకస్వామి గ్రామోత్సవం జరిపారు. పలువురు దంపతులు పీటలపై కూర్చుని గోదాదేవి, రంగనాయకస్వామి కల్యాణాన్ని జరిపారు. ఆలయ కమిటీ ఛైర్మన్ శశిరేఖ, సహాయ కమిషనర్ సంధ్య పర్యవేక్షించారు. గంపలగూడెం రామాలయం, వినగడప మదన వేణుగోపాలస్వామి దేవస్థానాలలో కూడా ధనుర్మాసోత్సవాల్లో గోదాదేవి అమ్మవారి కల్యాణాన్ని నిర్వహించారు.



# ఘనంగా భోగి వేడుకలు

**పెనమలూరు జనవరి14,ప్రభాతవార్త :** భోగిరేగిపండ్లను పిల్లలపై పోస్తూ భోగిపండుగను చేసుకుంటూ భోగభాగ్యాలతో తులతూగాలని, గ్రామంలో బుధవారం తెల్లవారుజామునసే యువకులు భోగిమంటలను నిర్వహించారు. పాతజీవితంలో ఉన్న లోటుపాటులన్నీ భోగి



మంటలలో కాలిపోవాలని ఇంట్లో ఉన్న పాతవస్తువులు అన్నీమంటల్లో వేసి ఇక నుండి తమ జీవితాల్లో నూతనవైభవం సంతరించుకోవాలని క్రొత్తదనంతో జీవితాలు సాగాలని కోరుకుంటూ ఉవ్వెత్తున ఎగిసిపడే జ్వాలలను ఆనందిస్తూ , ఆస్వాదిస్తూ పండుగను జరుపుకున్నారు. గంగిరెద్దుల కోలాహలంతో రంగవల్లుల హరివిల్లులతో పాల పొంగళ్ళతో,హరిదాసుల కీర్తనలతో సరదాగా సంక్రాంతి జరుపుకుంటున్న పండుగ సంక్రాంతి పండుగ.ఏడాది పొడవునా మన కష్టంలో పాలుపంచుకునే పశుసంపదను పూజిస్తూ కమ్మని అనుభూతితో జరుపుకోబోతున్న పండుగ కనుమ.మండలంలోని తాడిగడప

# విజయవాడ వార్త

## ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులకు చివరి తేదీ 23

### సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 14,ప్రభాతవార్త:** అనధికార లేఅవుట్లు,ప్లాట్ల క్రమబద్ధీకరణ,అనధికార భవన నిర్మాణ క్రమబద్ధీకరణ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ అన్నారు. 30.6.2025 వరు వేసిన అనధికార లే అవుట్లు,ప్లాట్లను నిర్ణీత అపరాధ రుసుం,14% ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించడానికి జనవని 23,2026 చివరి తేదీ అని, విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్రత్నకుమార్ బుధవారం ఉదయం విడుదల చేసిన ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అందులో భాగంగా ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీం ధరఖాస్తు ప్రక్రియను తెలిపారు. లైసెన్సు సర్వేయర్,ఇంజనీర్లు,ఆర్కిటెక్ట్ ద్వారా అనధికార లే అవుట్(నాన్-లే-అవుట్)లో ఉన్న మీ స్థలం ప్లాన్లు తయారు చేయించుకొని,అపరాధ రుసుంలో 50 శాతం (లేదా కనిష్టం 10వేలు) చెల్లించి,ఆన్లైన్లో (హెచ్టిటిపి//ఎల్ఆర్ఎస్డిటిసిపి. ఎపి.జిఓవి.ఇన్/) ధరఖాస్తు చేసుకోవాలని అనానరు. క్రమబద్ధీకరణ అనధికార లేఅవుట్లు/ప్లాట్లను పరిశీలించి, చట్ట ప్రకారం జరిమానా విధించబడుతుందని,అటువంటి ప్లాట్లకు విద్యుత్ సరఫరా,నీటి సరఫరా,డ్రైనేజీ,స్వేచ్ఛా కాలువ సదుపాయాలు అనుమతించబడవని, అటువంటి ఆమోదం లేని లే అవుట్లను రిజిస్ట్రేషన్ శాఖ 'నిషేధ ఆస్థి వాచ్ రిజిష్టర్'లో నమోదు చేయబడతాయని,అటువంటి స్థలాల్లో ఏదైనా అమ్మకం కాని లావాదేవీలు అనుమతించబడవని,భవన ఆమోద అధికారి ద్వారా అటువంటి ఆమోదం లేని లే-అవుట్లు/ప్లాట్లలో కట్టడ అనుమతులు పరిగణించబడతాయన్నారు. కావున అనధికార లే-అవుట్లు/ప్లాట్ల యజమానులు వారి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోడానికి గాను,ప్లాట్ల యజమానులకు రాయితీ కలదన్నారు. డెవలపర్స్/భూమి యజమానులు అనధికార లే అవుట్ల (నాన్-లే-అవుట్ల)లో ఉనన అన్ని ప్లాట్ల వివరాలు,లే-అవుట్లను వెంటనే విజయవాడ నగరపాలక సంస్థ స్వయంగా/ప్రతినిధి ద్వారా సమర్పించాలని,అనధికార లే-అవుట్లు/ప్లాట్ల యజమానులు, ఆన్లైన్ ద్వారా క్రమబద్ధీకరించుకోడానికి ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోగలరని తెలిపారు.అర్హులైన అన్ని భవన యజమానులు నిర్ణీత గడువు లోపు ధరఖాస్తు చేసుకొని తమ భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గడువు ముగిసిన తర్వాత ధరఖాస్తు చేయని వారు లేదా చట్ట విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగించే వారిపై ప్రస్తుత చట్టాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జారీ చేసినందున దానికనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరిన్ని వివరాల కోసం నగరపాలక సంస్థ కార్యాలయం లోని టౌన్ ప్లానింగ్ విభాగాన్ని సంప్రదించగలరని పేర్కొన్నారు.



# సాయిమందిరంలో భోగి వేడుకలు

**గంపలగూడెం, జనవరి 14, ప్రభాతవార్త:** గంపలగూడెం మండలం పెనుగొలను సాయి మందిరంలో బుధవారం భోగిపండుగ నిర్వహించారు. సాయిబాబాకు భోగిపండ్లు పోసి విశేషపూజలు జరిపారు. చిన్నారులకు, విద్యార్థులకు కూడా మందిరంలో రేగుపళ్ళు, మంచి శనగలు, పెసలు, పూలతో కలిపిన భోగిపళ్ళు పోసి పలువురు ఆశీస్సులందించారు.



# వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా గోదా రంగనాథుల కళ్యాణం

### -5వేల మందికి అన్నప్రసాద వితరణ

### అన్నప్రసాద వితరణ కోసం సేవ చేసిన మహిళా భక్తులు

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 14,ప్రభాతవార్త:** పున్నమితోట లోని టిటిడి దేవస్థానంలో సూపరింటెండెంట్ మల్లిఖార్జునరావు,టెంపుల్ ఇనస్పెక్టర్ లలితా రమాదేవిల అధ్వర్యంలో శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రోహిత్ ఆలయ అర్చకులు మురళి, శశి,హేమంత్, ఆనంద్,న్యాయవాదులు విజయకుమార్ దంపతులు, ,ప్రసాద్,వడవల ఏడుకొండలు,భక్తులు ప్రసాదరెడ్డి దంపతులు, సుబ్రహ్మణ్యం దంపతులు,సూర్యప్రకాష్ దంపతులు,వెంకటేశ్వరరావు, శంకర్,గోవింద్,సుబ్బారావు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించి,అన్నదాన ప్రసాద వితరణలో పాలుపంచుకున్నారు.గోదా రంగనాథుల కళ్యాణం సందర్భంగా 5 వేల మందికి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాను మహిళా భక్తులు శాంతిశ్రీ,తులసి,అన్నపూర్ణ,సంయుక్త తదితర భక్తులు పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదానికి గాను కూరగాయలను కోసి ఇతర కార్యక్రమాల్లో పాలుపంచుకొని ఇతోథికంగా స్వామి వార్కి సేవ చేశారు. అనంతరం భక్తులకు తమ చేతుల మీదుగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జోరుగా మొదలైన జూదాలు

## సంక్రాంతి సంబరాల పేరుతో కోడిపందాలు పేకాట, గుండాటతో జేబులు గుల్ల.

**గంపలగూడెం, జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి సంబరాల పేరుతో తిరువూరు నియోజకవర్గంలో కోడిపందాలు, పేకాట, గుండాట వంటి జూదాలు యథేచ్ఛగా నిర్వహించారు. తిరువూరు రాజుపేటలోని కోడి పందాల బరుల్లో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి అమ్మకాలు సాగించారు. బరుల వద్ద మందుబాబులు హల్చల్ చేస్తూ చూపరులను భయభ్రాంతులకు గురిచేశారు. తిరువూరు మండలం కాకర్ల, మల్లేల, అక్కపాలెం, గంపలగూడెం మండలం ఊటుకూరు, నెమలి, తోటమూల కోడిపందాల బరుల్లో బార్ అండ్ రెస్టారెంట్లను తలపించే రీతిలో ఏర్పాట్లు చేశారు. తిరువూరులో బైపాస్ రోడ్డు, జాతీయ రహదారికిరు వైపులా పార్కింగ్ కోసం తాళ్ళతో అడ్డు కట్టడంతో వాహన చోదకులు ఇబ్బంది పడ్డారు. జాతీయ రహదారిపై ఇష్టానుసారం వాహనాలు నిలుపుదల చేయడంతో ట్రాఫిక్ ఇక్కట్లు ఎదుర్కొన్నారు.పేకాట, గుండాటతో జేబులు గుల్లసంక్రాంతి జూదాల ప్రారంభం రోజునే పేకాట, గుండాట, పులిమేక తదితర జూదాలతో పేద, మధ్యతరగతి వర్గాల జేబులు గుల్లవడంతో లబోదిబోమన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన జూదాల నిర్వాహకులు దౌర్జన్యపూరితంగా వ్యవహరిస్తు న్నారని డబ్బులు పోగొట్టుకున్నవారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.జేబుదొంగల హల్చల్తిరువూరు నియోజకవర్గంలోని పలు బరుల్లో జేబుదొంగలు హల్చల్ చేశారు. జూదాల్లో పాల్గొనేవారి జేబుల్లో డబ్బు, సెల్ఫోన్లు తస్కరించి పరారయ్యారు. విస్సన్నపేట బరిలో జేబుదొంగలు స్థానికులకు పట్టుబడగా వారి వద్ద విలువైన సెల్ ఫోన్లు లభ్యమయ్యాయి. జూదరులను కాళ్ళు చేతులు కట్టేసి దేహశుద్ధి చేశారు. మరికొన్ని చోట్ల స్వల్ప






### తిరువూరు నియోజకవర్గంలో

# కోడి పందేలు,జూదాల జోరు

**ఎ కొండూరు, జనవరి 14, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం తిరువూరు విసన్న పేట గంపలగూడెం మండలాల్లో ఈ సంక్రాంతి పర్వదినం సంద్భంగా కోడిపందాలబరులు పెద్దఎత్తున నిర్వాహకులు ఏర్పాటు చేసి బుధవారం భోగి పండుగ సందర్భంగా విచ్చలవిడిగా కోడిపందాలు పేకాట కోసాట గుండాటతో పాటు మద్యం ఏరులై పారుతున్న పోలీస్ రెవెన్యూ శాఖల ఎక్సైజ్ శాఖల అధికారులు ప్రేక్షక పాత్ర వహించడంతో జంతు ప్రేమికులు సామాజిక కార్యకర్తలు శాంతికాములు పలువురు అధికారుల తీరును తీవ్రంగా ఆక్షేపించారు. హైకోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ ఈ 3 రోజులు బుధ గురు శుక్ర వారల్లో ముమ్మరంగా కోడిపందాలు ఇంకా ఇతర జూదాల వల్ల లక్షలాది రూపాయలు చేతులు మారి అనేకమంది కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదాలు ఉన్నా కనీసం నిర్వాహకులు ఏర్పాటు చేసిన బరుల వద్ద 144 సెక్షన్ విధించి జంతు హింసను నిరోధించాల్సిన అవకాశాలు ఉన్నా కేవలం అధికార పార్టీకి నేతల ఆదేశాలు ఒత్తిళ్లకు తలొగ్గి జీ హుజూర్ అంటూ

## పోలీసుల ప్రేక్షక పాత్రపై విమర్శలు

చట్టాన్ని తుంగలో తొక్కి హైకోర్టు ఆదేశాలు బేఖాతరు చేయడం పట్ల భవిషత్లఓ కూడా కోడిపందాలు జూదక్రీడలు నిలుపుదల చేయడం మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉందని అనేక మంది విమర్శించారు. సంక్రాంతి సంబరాలకు పనుల్లో సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబివాల్సిన ప్రజా ప్రతినిధులు, వేరువేరుగా ఈ జూదాల్లో పాల్గొని ప్రోత్సహించడం ప్రజాస్వామ్య విలువలను హైకోర్టు చట్టాలను కాలరాయడమేనని పలువురు గర్హించారు. ప్రతి ఏడాది ఈ పండుగలో లక్షలాది రూపాయలు చేతులు మారడం కొందరు ఈ జూదాల్లో డబ్బులు పోగొట్టుకుని ఆత్మ హత్యలకు ప్రయత్నించడం పరిపాటిగా మారింది. ఇకనైనా ఈ విషయంలో హైకోర్టు కఠినతర చర్యలు తీసుకుని జూదక్రీడలను నిరోదించి ప్రజాశాంతిని కాపాడాలని కోరుతున్నారు.

# జాతీయస్థాయి పోటీలకు లకిరెడ్డి హనిమిరెడ్డి కళాశాల విద్యార్థులు

**మైలవరం, జనవరి 14, ప్రభాతవార్త :** లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించే అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ పి రంగారావు తెలియజేశారు. గత వారంలో నిర్వహించిన కృష్ణ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల పోటీలో హనిమిరెడ్డి కళాశాలకు చెందిన ఈ నలుగురు విద్యార్థులు ఎంతో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఈ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలియజేశారు. రేపటినుండి 17వ తారీకు వరకు తమిళనాడు, తిరుచినాపల్లిలోని భారతీ దాసన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించే అఖిలభారత విశ్వవిద్యాలయ పోటీలకు కృష్ణ యూనివర్సిటీ తరపున ఎల్హెచ్ఆర్ కళాశాలలో చదువుతున్న జే.వాసు రెండవ బిబిఏ, కె.సాయి చందు బిఏ మూడవ సంవత్సరం, పి.చెన్నకేశవ బీఎస్సీ మొదటి సంవత్సరం, ఎస్.కే. భాషా బిబిఏ మొదటి సంవత్సరం ఎంపిక కావడం జరిగిందని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేనేజర్ మన్నే స్వామి తెలియజేశారు. అంతేకాకుండా మన విశ్వవిద్యాలయంలో ప్రదర్శించిన నైపుణ్యాన్ని జాతీయ స్థాయిలో నిర్వహించే అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో కూడా ప్రతిభను కనపరచాలని ఆకాంక్షిస్తూ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



# ఆంధ్ర సీతక్కను వరించిన గ్లోబల్ పీస్ అవార్డు

**మైలవరం, జనవరి 14, ప్రభాతవార్త :** మానవ హక్కుల పరిరక్షణ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ జాతీయ అధ్యక్షురాలు, ఆంధ్రప్రదేశ్కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, అంబేద్కర్ భావజాల




వారసురాలు డా. ఉన్నం జ్ఞాన సుందరికి ప్రతిష్టాత్మక డా. బిఆర్ అంబేద్కర్ గ్లోబల్ పీస్ అవార్డు లభించింది. మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, మహిళల హక్కులు, పేదల అభ్యున్నతి కోసం ఆమె చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ గౌరవ పురస్కారం అందజేశారు. ముంబైలోని జీసీసీ క్లబ్ వేదికగా నిర్వహించిన ఘనమైన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ అవార్డును డా. ఉన్నం జ్ఞాన సుందరికి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ డా. హాజి షేక్ చేతుల మీదుగా ప్రదానం చేశారు.డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను మార్గదర్శకంగా తీసుకొని, సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం కల్పించేందుకు ఆమె నిరంతరం చేస్తున్న కృషి దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందుతోంది. జ్ఞాన సుందరి మైలవరం మండలం గణపవరం గ్రామానికి చెందినది.

# ఎయిర్ బీఎస్సీ

**అమరావతి, జనవరి 14, ప్రభాతవార్త :** 2026లో కచేరీలు మరియు పండుగల చుట్టూ 77 శాతం ప్రణాళికాబద్ధమైన పర్యటనలతో భారతదేశపు జెన్ ప్రయాణ సంగీతం మరింతగా రూపొందిస్తున్నందున, ఎయిర్ బీఎస్సీ అభిమానులను వారు ఇష్టపడే సంస్కృతికి మరింత చేరువ చేస్తోందని ఎయిర్ బీఎస్సీహెడ్ అమన్ప్రీత్ బజాజ్ అన్నారు. అభిమానులను వారు ఎయిర్ బీఎస్సీ ముంబైలో ప్రత్యేక ఎయిర్ బీఎస్సీ ఒరిజినల్ ఎక్స్పీరియన్స్ అయిన లొల్లా ఇండియా లైక్ ఎ లోకల్ని హోస్ట్ చేయడానికి నటుడు, సంగీతకారుడు మరియు సాంస్కృతిక వాయిస్ సిద్ధాంత్ చతుర్వేదితో భాగస్వామ్యం కలిగి ఉందన్నారు.

# విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**వత్సవాయి, జనవరి 14, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వత్సవాయిలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను గ్రామానికి చెందిన చిట్టూరి జనార్దన్ రావు బొగ్గవరపు వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రమును దాతల సహకారంతో నిర్మించి ఘనంగా ప్రారంభించారు. ప్రథమంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు గ్రామానికి చెందిన చిట్టూరి కిరణ్మయికి ప్రథమ స్థానం, మరో నలుగురు మహిళలు ద్వితీయ స్థానం సాధించగా, నిర్వాహకులు వీరితోపాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్ర అధ్యక్షులు చిరుమామిళ్ల హనుమంతరావు, కమిటీ సభ్యులు బొగ్గవరపు రాజ, రాము, కుక్కల సుదర్శన్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు సాగర్ల కృష్ణవేణి, బొగ్గవరపు రమ, కొంగర వెంకటేశ్వరరావు , బిల్లా విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా గ్రామానికి చెందిన కొంగర ప్రియాంక, నరమనేని స్వర్ణ, చిరుమామిళ్ల దీప్తిలు వ్యవహరించారు.



# మాజీ సిఎంకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి కాలసాని దంపతులు

**ఎ కొండూరు, జనవరి 14, ప్రభాతవార్త** ఎన్టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండల ప్రాంత ప్రజలకు ఎ కొండూరు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి చెన్నారావు (రాడ్డు) దంపతులు భోగి సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రాంత ప్రజలు ఈ పండుగను సుఖసంతోషాలతో ఆనందోత్సాహాలతో ప్రశాంతంగా జరుపుకుని పండుగ సంస్కృతి, సాంప్రదాయలను ప్రతిబింపచేయాలని ప్రజలకు ఎంపిపి నాగలక్ష్మి రాడ్డు దంపతులు కోరారు. ఈ ఏడాది ఈ మండలంలో కోడి పందాలు పేకాట లాంటి జూదాలు లేకపోవడం సంతోషదాయకమని ఈ సందర్భంగా మండల ప్రాంత ప్రజలకు ఆడపడచులకు యువతీ యువకులకు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి చెన్నారావు (రాడ్డు) అన్న మాజీ సిఎం జగనన్నను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.



# వంద మిలియన్ డాలర్ల ఏఐ రెడీ సార్వభౌమ క్లౌడ్ పెట్టుబడికి సలహాదారుగా జేఎల్ఎల్ నియమించిన భారత్ క్లౌడ్

**విజయవాడ, జనవరి 14, ప్రభాతవార్త :** బోర్డు ఆమోదాలు, ఫైనాన్సింగ్ ఏర్పాట్లు, నియంత్రణ అనుమతులు, ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు లోబడి, రాబోయే ఐదేళ్లలో తమ వంద మిలియన్ డాలర్ల ఏఐ రెడీ సార్వభౌమ క్లౌడ్ పెట్టుబడికి సలహాదారుగా జేఎల్ఎల్ నియమించినట్లు భారత్ క్లౌడ్ ప్రతినిథులు తెలిపారు. భారతదేశంలోని ప్రధాన నగరాలు, ఎంపిక చేసిన అంతర్జాతీయ ప్రదేశాలలో ఏఐ రెడీ సావరిన్ క్లౌడ్ మౌలిక సదుపాయాల నిర్మాణాన్ని సులభతరం చేస్తారన్నారు. లొకేషన్ సైట్ గుర్తింపు, డిజైన్ కన్సల్టెన్సీ, పోర్ట్ ఫోలియో ఆప్టిమైజేషన్లో భారత్క్లౌడ్కు మద్దతు ఇస్తుందన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

**తిరువూరు, జనవరి 14, ప్రభాతవార్త :** మెగాస్టార్ చిరంజీవి నటించిన "మన శంకర వరప్రసాద్ గారు" సినిమా విడుదల సందర్భంగా వేమూరి చంటి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి సేవా బాటలో నడుస్తూ చిరంజీవి ఆశయ సాధన లక్ష్యంగా తిరువూరుకు చెందిన అఖిలభారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు వేమూరి చంటి తనదైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందారు. తిరువూరు పట్టణానికి చెందిన తండ్రి లేని 8వ తరగతి చదువుతున్న కంటిపూడి నాగదర్శినికి భవిష్యత్తులో చదివే విద్యకు అన్ని తానై బాధ్యత తీసుకున్న మెగాస్టార్ చిరంజీవి అభిమాని వేమూరి చంటి ఈ సందర్భంగా చిరంజీవి బాటే తన బాటగా నడుస్తూ వేమూరి చంటి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా వేమూరి చంటి మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి, ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా వారి అడుగుజాడలే ఆదర్శమని ఈ సందర్భంగా పాపకు భవిష్యత్తులో పూర్తి విద్యాకు కావలసిన ఆర్థిక భరోసా కల్పించడం సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. రవణం స్వామి నాయుడు ఆశీస్సులతో తన సేవా కార్యక్రమాలు మరింత ముందుకు కొనసాగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా రోజువారి జీతానికి పనిచేసే నాగదర్శిని తల్లి, వేమూరి చంటికి కృతజ్ఞతలు తెలిపారు.



# కానరాని సంక్రాంతి సంబరాలు లోపించిన పారిశుద్ధ్యం

**ఎ కొండూరు, జనవరి 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఈ సంక్రాంతి సంబనాలను పురస్కరించుకుని సుపరిపాలన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని ఆదేశాలున్నా మండలంలోని 1,2 గ్రామ పంచాయతీలు మినహా ఎక్కడా విద్యుత్ కాంతుల మిరుమిట్లు, పారిశుధ్య చర్యలు పూర్తి స్థాయిలో జరిగిన దాఖలాలు లేవని ఆయా గ్రామాల ప్రజలు గ్రామ పంచాయతీల తీరును ఆక్షేపించారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీలు ఉండగా సుమారు 1,2 గ్రామాల్లో మినహా మిగతా గ్రామాల్లో ఈ సంక్రాంతి పండుగ శోభ లేక వెలవెల పోతుండడంతో అనేకమంది పుట్టింటికి వచ్చిన అనేకమంది ఆడపడుచులు, ఈ పెద్ద పండుగ ఈ విధంగా గ్రామ పంచాయతీల్లో వెలవెలబోవడం పండుగ సంస్కృతి సాంప్రదాయాలకు భిన్నంగా వ్యవహరించడం గర్హనీయమని పలువురు మహిళలు విమర్శించారు. పెద పండుగల్లో ఈ సంక్రాంతి పండుగ ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీల వారు మిరుమిట్లు గొల్పే కాంతుల విదుయత్ బల్బులను అమర్చని, పారిశుధ్య చర్యలు పూర్తి స్థాయిలో చేపట్టని గ్రామ పంచాయతీలపై చర్యలు తీసుకుని గ్రామాల్లో సంక్రాంతి సంబరాల శోభ ఉట్టిపడే విధంగా ఏర్పాట్లు చేయాలని మండల ప్రాంత ప్రజలు మహిళలు పలువురు ఎన్డిఏ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఉత్తరప్రదేశ్లో 1,750 మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ పూర్తి

**విజయవాడ, జనవరి 14, ప్రభాతవార్త :** ఉత్తరప్రదేశ్లో 1,750 మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ పూర్తయ్యిందని, వారికి ధృవీకరణ పత్రాలు లక్నోలోని సిటీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో యుపి విద్యాశాఖ మంత్రి రజనీ తివారి చేతులమీదుగా అందించినట్లు శామ్సంగ్ ప్రతినిథులు తెలిపారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా తన శామ్సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ద్వారా శిక్షణ ఇవ్వడం ద్వారా రాష్ట్రంలో యువతకు నైపుణ్యాలు అందించడంలో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆ రాష్ట్ర విద్యా రంగ నాయకులు, కార్యక్రమ భాగస్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేశంలోని 10 రాష్ట్రాల్లో అమలులో ఉందన్నారు.

# వైభవంగా గోదా రంగనాధుల కళ్యాణం

**గుంటూరు కల్చరల్,జనవరి 14,ప్రభాతవార్త :** స్థానిక ఆర్.అగ్రహారంలోని శ్రీరామనామక్షేత్రంలో ఆలయ ట్రస్టీస్ రాగం వెంకట లీలాసుందరి,



మస్తాన్రావు దంపతుల ఆధ్వర్యంలో బుధవారం భోగిపండుగ సందర్భంగా గోదా రంగనాధులను ఆకర్షణీయంగా అలంకరించి గోవింద నామస్మరణతో ఆలయ అర్చకులు కళ్యాణాన్ని నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది.

## చీఫ్‌విప్ జీ.వీ స్వగ్రామం ఇనిమెళ్లలో సంక్రాంతి సంబరాలు

ఈపూరు,జనవరి14,ప్రభాతవార్త: ప్రభుత్వ చీఫ్‌విప్,సీనియర్ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు స్వగ్రామం ఇనిమెళ్ళలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సంబరాల్లో పాల్గొనేందుకు గ్రామానికి విచ్చేసిన చీఫ్‌విప్ జీ.వీకి గ్రామస్తులు, బంధు మిత్రులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని భావన్నారాయణ స్వామి దేవాలయం,శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భోగి పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు, భోగభాగ్యాలు నింపాలని ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను జీ.వీ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు,నాయకులు పాల్గొన్నారు.




## ముప్పాళ్ళలో కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన చీఫ్‌విప్ జీ.వీ

ఈపూరు,జనవరి14,ప్రభాతవార్త: సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన 34వ రైతు మిత్ర కబడ్డీ టోర్నమెంట్ పోటీలను ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు బుధవారం ప్రారంభించారు. జీ.వీ మాట్లాడుతూ గత 34 ఏళ్లుగా నిరంతరాయంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న రైతు మిత్ర నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జీ.వీకి గ్రామస్తులు,క్రీడాకారులు ఘనస్వాగతం పలికారు. మైదానంలో క్రీడాకారులతో కరచాలనం చేసి ఉత్సాహపరిచి టాస్ వేసి టోర్నమెంట్‌ను జీ.వీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు నాయకులు,క్రీడాభిమానులు పాల్గొన్నారు.



## నాటుసారా అనుమానిత గ్రామాల్లో ఎక్సైజ్ అధికారుల తనిఖీ

ఈపూరు,జనవరి14,ప్రభాతవార్త: ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాటుసారా అనుమానిత గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు. రొంపిచర్ల,ఈపూరు,బొల్లాపల్లి మండలాల్లోని పలు గ్రామాలు, సరికొండపాలెం తండా,గట్లపల్లి కూడలి వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటుసారా,కల్తీ మద్యం,నకిలీ మద్యం,కల్తీ కల్లు వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యం దుకాణాలు ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని చెప్పారు.



## నిజాలను నిర్భయంగా ప్రచురించే పత్రిక 'వార్త' : సీఐ వెంకటరమణ

మాచర్ల, జనవరి 14 ప్రభాతవార్త: నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రత్యేక కథనాలతో పత్రికా రంగంలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్న జాతీయ దినపత్రిక వార్త అని మాచర్ల పట్టణ సీఐ తురక వెంకటరమణ కొనియాడారు. 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ప్రజాసమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంలో వార్తా పత్రికల ప్రాముఖ్యత ఎంతో ఉందని, అందుకే పాత్రికేయులను ఫోర్త్ ఎస్టేట్‌గా పిలువబడుతున్నారని ఆయన అన్నారు. మాచర్ల పట్టణంలో ట్రాఫిక్‌ను నియంత్రించడంలోనూ, పలు ప్రజా సమస్యలను తమ కథనాల ద్వారా పోలీసులకు తెలియజేసి వారికి సహకరించినందుకు వార్త దినపత్రిక యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెన్నారెడ్డి, మాచర్ల పట్టణ రిపోర్టర్ గాజుల ముక్కంటి, వెల్దుర్తి రిపోర్టర్ పుల్లారెడ్డి, విజయపురిసౌత్ రిపోర్టర్ జిలాని, కారంపూడి రిపోర్టర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## వైభవంగా గోదాదేవి రంగనాయకుల కల్యాణం

కారంపూడి, జనవరి 14 ప్రభాతవార్త: స్థానిక శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ ఆలయంలో గోదాదేవి రంగనాయకుల కల్యాణ మహోత్సవం భోగిరోజు బుధవారం కన్నుల పండువగా నిర్వహించారు. ధనుర్మాసం 30వ రోజు సందర్భంగా గోదాదేవి రంగనాయకుల స్వామి కల్యాణం అర్చకులు కొమందూరి సత్యనారాయణచార్యుల వేదమంత్రోచ్ఛరణల మధ్య వేడుకగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ బడిగొడుగుల లక్ష్మీనారాయణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జీవో ప్రతులను భోగిమంటల్లో వేసి నిరసన

కారంపూడి, జనవరి 14 ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా కారంపూడిలో సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో 590, 847 జీవోల ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన మెడికల్ కాలేజీలపై పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సీపీఐ నాయకులు కారంపూడి మండల కార్యదర్శి సైదా తెలిపారు.



## కారంపూడిలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

కారంపూడి, జనవరి 14 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్థానిక వీర్ల అంకాలమ్మ దేవాలయం ప్రాంగణంలో ఎన్డీయే కూటమి సారథ్యంలో ముగ్గుల పోటీలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సంగినేడి ధనుంజయరావు సేవ ట్రస్టు ఆధ్వర్యంలో సంగినేడి బాలకృష్ణ మండలస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని రంగవల్లులు తీర్చిదిద్దారు. గెలుపొందిన మహిళలకు కూటమి నేతలు పంగులూరి అంజయ్య, గోళ్ల సురేష్‌యాదవ్, చప్పిడి రాము, బూసా రామాంజనేయులు, సర్పంచ్ సరస్వతి బాలునాయక్, బొమ్మిన శేషగిరి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శెట్టి హనుమంతరావు, కటికల బాలకృష్ణ తండా మస్తాన్‌జానీ, కేశనపల్లి కృష్ణబాబు, తోడేటి వెంకయ్య, తోట నరసింహరావు, నాగెండ్ల రామారావు, పలిశెట్టి కొండ, కాల్వ పేరయ్య, గణిత అమరయ్య, భవిరిశెట్టి రామారావు తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



## తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త : తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీకయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. తెలుగు వారి పెద్ద పండుగ భోగి పండుగ సందర్భంగా బుధవారం తెల్లవారుజామున స్థానిక ప్రకాష్ నగర్ లోని ఎమ్మెల్యే స్వగృహం వద్ద ఎమ్మెల్యేచదలవాడ అరవింద బాబు దంపతులు భోగి మంటలను వెలిగించి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఎమ్మెల్యే భోగి మంట చుట్టూ నృత్యం చేశారు. అనంతరం ప్రకాష్ నగర్ లోని రిక్షా సెంటర్, స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద, శివుని బొమ్మ సెంటర్, పాతూరు, గుంటూరు రోడ్డులోని నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన భోగి వేడుకలలో ఎమ్మెల్యే అరవింద బాబు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని, పశు సంపద వృద్ధి చెందాలని, పంటలు బాగా పండిపోలాలు కళకళ లాడాని, రైతుల లోగిళ్ళన్ని ధాన్యపు రాసులతో నిండాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు. రైతులు సుఖసంతోషాలతో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జనసేన న్యూఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ

నరసరావుపేట క్రైమ్, జనవరి14 ప్రభాతవార్త : : జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదే వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గుంటూరులో నరసరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు గాదే వెంకటేశ్వరరావును శాలువా కప్పి, పూలమాలతో సన్మానించారు. అనంతరం వెంకటేశ్వరరావు జనసేన పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకువెళతామని పేర్కొన్నారు. జనసేన పార్టీ నరసరావుపేట మండల అధ్యక్షులు కిష్టంశెట్టి గోవిందరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి అడ్డేపల్లి ఆనందబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుప్తా శ్రీకాంత్, మండల కార్యదర్శి దాసరి నాగేశ్వరరావు, తోట వెంకటేశ్వర్లు, గోపు మల్లి, సంక నాగరాజు, సింగంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## జీవో ప్రతులను భోగి మంటల్లో తగలబెట్టిన వైసీపీ నాయకులు

నరసరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త : : భోగి పండుగను పురస్కరించుకొని బుధవారం తెల్లవారుజామున స్థానిక ప్రకాష్ నగర్ లోని 60 అడుగుల రోడ్డులోని వైఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద భోగి పల్నాడు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో భోగిమంటలను వెలిగించారు. ఈ సందర్భంగా వారు ఆ భోగిమంటల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జీవో ప్రతులను తగలబెట్టారు. అనంతరం డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మరియు పల్నాడు జిల్లా వాసులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ భోగ భాగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనే ఉద్దేశంతో జీవోలు ఇచ్చిందో, ఆ జీవోలన్నింటినీ కూడా భోగి మంటల్లో తగలబెట్టే కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. ఎందుకంటే ఇది ప్రజా వ్యతిరేకమైన చర్యన్నారు.ఈమెడికల్ కళాశాలను ప్రభుత్వమే నడపాలని మరొక్కసారి వైసీపీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ రైతులకు మకర సంక్రాంతి అంటే ఎంతో ముఖ్యమైనదని, ఎంతో కష్టపడి పండించిన పంటను ఇంటికి తెచ్చుకునే సందర్భం అని చెప్పారు. ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను నడపాలని కోరారు. ఈ భోగి మంటల వేడుకలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వర్సిటీ క్రికెట్ జట్టుకు కృష్ణవేణి విద్యార్థి ఎంపిక

రొంపిచర్ల,జనవరి 14 ప్రభాతవార్త ::ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పురుషుల టీం స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన జి. ప్రవీణ్ కుమార్ బౌలింగ్ విభాగానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీ జట్టుకు ఎంపికైన ప్రవీణ్ కుమార్ ఈనెల 27 నుండి ఫిబ్రవరి 2 వరకు కర్ణాటకలోని మంగుళూరు యూనివర్సిటీలో జరగనున్న సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ పోటీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తరుపున ప్రాతినిథ్యం వహించనున్నట్లు కళాశాల పిడి ఈదర ఆదిబాబు తెలిపారు.



## మహంకాళి అమ్మవారి దేవస్థానంలో భోగి వేడుకలు

నరసరావుపేట జనవరి 14 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సాపాలెం లో వేంచేసి ఉన్న మహంకాళి అమ్మవారి ఆలయంలో బుధవారం భోగి పండుగ వేడుకలు నిర్వహించారు. ఆలయ ఈవో నల్లబోతు మాధవి దేవి వివరాలు తెలిపారు. భోగి పండుగను పురస్కరించుకొని మహిళలకు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు దేవస్థానంలో ఉదయం అత్యంత వైభవంగా జరిగాయి. అదే విధంగా ప్రాతఃకాల ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింబడినవి. అనంతరం భోగి మంటల కార్యక్రమం ఘనంగా జరిగింది.ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటించి ఈఓ నలబోతు మాధవి దేవి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు మరియు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకునితీర్థప్రసాదాలు స్వీకరించారు.



## భోగి మంటల్లో కేంద్ర ప్రభుత్వ జీఓల దహనం

రొంపిచర్ల,జనవరి 14 ప్రభాతవార్త ::కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అక్రమ జిఓ లను ఉపసంహరించుకోవాలని సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డు లోని పల్నాడు విజ్ఞాన కేంద్రం ప్రాంగణం వద్ద వేసిన భోగి మంటలలో అక్రమ జిఓ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విత్తన తయారీ హక్కును ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడం కోసం తీసుకొచ్చిన విత్తన బిల్లును, విద్యుత్ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతూ తెచ్చిన జీఓలను, దేశంలో కోట్ల మంది పేదలకు ఉపాధి కల్పించే 2005 మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ పేద ప్రజల ఉపాధిని హరించేందుకు కొత్తగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 2025 ఉపాధి హామీ పథక జీఓ లను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 100 రోజుల పని దినాలు పెంచాలని కూలీలు డిమాండ్ చేస్తుంటే పథకం అమలుకు బడ్జెట్ లో నిధులు కుదించడం ఏంటని ప్రశ్నించారు. అక్రమ జిఓ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగోపాలరావు, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కోశాధికారి డి.శివ కుమారి, సిఐటియు నాయకులు షేక్.సిలార్ మసూద్, సయ్యద్ రబ్బాని, కుమారి, జన విజ్ఞాన వేదిక నాయకులు డి సుభాష్ చంద్రబోస్, కామినేని రామారావు, షేక్. మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చాటే సంక్రాంతి: జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త ::మకర సంక్రాంతి సందర్భంగా పల్నాడు జిల్లా ప్రజలకు కలెక్టర్ కృతికా శుక్లా శుభాకాంక్షలు బుధవారం తెలియజేసారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేసే మూడు రోజుల పండుగను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆకాంక్షి ంచారు. పంట సిరులు పొలాల నుండి పల్లె ఇళ్ల లోగిళ్ళలో కళకళలాడి రైతులు సంతోషంగా ఉండే పండుగగా సంక్రాంతి నిలుస్తుందన్నారు. బంధు మిత్రులు అందరిని కలుసుకుని కనువిందు చేసే అందరి పండుగ సంక్రాంతి అన్నారు. సంక్రాంతి పండుగతో జిల్లాలోని ప్రతి ఇంటిలో సిరులు వెల్లి విరియాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వల్ల రాష్ట్రంలో ఈ జిల్లా ఆదర్శంగా నిలిచే విధంగా సమిష్టి కృషి చేద్దామని జిల్లా కలెక్టరు కృతిక శుక్లా పిలుపునిచ్చారు.



## కనులపండువగా స్వామివారి తెప్పోత్సవం

### అత్యంత వైభవంగా భీమలింగేశ్వర స్వామి వారి రథోత్సవం

### 50 సంవత్సరాల తర్వాత పట్టణంలో రథోత్సవం, తెప్పోత్సవం

నరసరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త :: నరసరావుపేటలోని స్థానిక వల్లప్ప చెరువులో మొట్టమొదటిసారిగా బుధవారం నిర్వహించిన గంగా పార్వతీ సమేత భీమలింగేశ్వర స్వామి, గంగా మహా లక్ష్మి అమ్మవార్ల తెప్పోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పర్యవేక్షణలో, తెప్పోత్సవం కమిటీ చైర్మన్ కపలవాయి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామివారి అమ్మవార్ల తెప్పోత్సవాన్ని తిలకించేందుకు పట్టణ నలుమూలల నుంచి వేలాదిమందిగా భక్తులు వచ్చి తిలకించారు. స్వామివారిని అమ్మవారిని దర్శించుకొని వారి అనుగ్రహం పొందారు. సుమారు 50 సంవత్సరాల తరువాత నరసరావుపేటలో స్వామి వారికి అమ్మవారికి ఎంతో వైభవంపేతంగా తెప్పోత్సవం నిర్వహించారు. ముందుగా స్థానిక పాతూరులోని గంగా పార్వతీ సమేత భీమ లింగేశ్వర స్వామి వారి రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారిని అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఎన్నో ఏళ్ల తర్వాత పట్టణంలో రథోత్సవం, తెప్పోత్సవం నిర్వహించడం పట్ల భక్తులు ఆనంద వ్యక్తం చేశారు. నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. వేడుకకు హాజరైన భక్తులకు కార్యక్రమ కమిటీ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## ప్రజా వ్యతిరేక విధానాలపై సంక్రాంతి తర్వాత సిపిఐ పోరాటాలు తీవ్రతరం: మునగోటి శ్రీనివాసరావు

పెదకూరపాడు, జనవరి 14, ప్రభాతవార్త: నియోజకవర్గ ప్రజలకు భోగి-సంక్రాంతి-కనుమ శుభాకాంక్షలు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు తెలిపారు 75 తాళ్లూరు సిపిఐ సమితి ఆధ్వర్యంలో పి పి పి జీవో కాపీలను ఆయన తగలబెట్టారు. సంక్రాంతి అనంతరం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న మత ఉన్మాద-ప్రైవేటీకరణ విధానాలపై సిపిఐగా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు.పీపీపీ పేరుతో ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి ప్రైవేటు సంస్థలకు నిధులు కేటాయించడం దుర్మార్గమని విమర్శించారు. మెడికల్ కాలేజీల్లో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జారీ చేసిన జీఓ నంబర్లు 590, 847 కాపీలను భోగిమంటల్లో రాష్ట్రవ్యాప్తంగా దహనం చేస్తామని తెలిపారు. ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ, ప్రజాసంఘాలు, విద్యార్థి-యువజన నాయకులపై అక్రమ కేసులు, ఉప వంటి కఠిన చట్టాల ప్రయోగాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్‌డీఏ ప్రభుత్వాల కుట్రతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు చెందిన 2500 ఎకరాలను అదానీకి కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. రైతులు, కార్మికులు, ప్రజా సమస్యలపై సంక్రాంతి తర్వాత ఉద్యమాలు నిర్వహిస్తామని, ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## చోరీకి గురైన సెల్‌ఫోన్ల రికవరీ

క్రోసూరు. జనవరి 14 ప్రభాతవార్త: క్రోసూరు మండలంలోని పలు ప్రాంతాల్లో మిస్సైన 14 మొబైల్ ఫోన్లలో 10 మొబైళ్లను పోలీసులు విజయవంతంగా రికవరీ చేశారని ఎస్సై రవిబాబు తెలిపారు.సీఐ సురేష్ చేతుల మీదుగా పది మంది బాధితులకు వారి మొబైల్ ఫోన్లను అందజేశారు. ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు మొబైళ్లను ట్రేస్ అవుట్ చేసి గుర్తించి, స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించామని ఎస్సై వివరించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ విలువైన వస్తువులపై మరింత జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



## శ్రీవారి కళ్యాణ మహోత్సవం

సత్తెనపల్లి, జనవరి 13, ప్రభాతవార్త: స్థానిక కూరగాయలమార్కెట్ వద్ద ఉన్న శ్రీ రామాలయం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ధనుర్మాసంలో భాగంగా 30వ రోజు స్వామవారికి బుధవారం చివరి రోజు అవటంతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఈసందర్భంగా స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీరామ చంద్రమూరిని కూడా ప్రత్యేక అలంకరణ చేశారు. స్వామివార్లను చూసేందుకు భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.



## నిరుపేద వృద్ధుని అంతిమక్రియలకు ఆర్యశైశ్యులు రూ.10వేల ఆర్థికసాయం

సత్తెనపల్లి, జనవరి 13, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలోని యానాది కాలనీలో నివాసం ఉంటున్న ముత్తుస్వామి పిచ్చిరెడ్డి అనే తమిళనాడు నుంచి వలస వచ్చిన ఆయన వంటపనులకు వెళుతూ కుటుంబం జీవనాన్ని కొనసాగిస్తు న్నారు. ఆయన వయస్సు 65. ఆయనకు ఇద్దరు కుమార్తెలు. ఆయన తీవ్ర అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. అదే ప్రాంతంలో స్థిరనివాసం ఉండే టిడిపి నాయకులు దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు ద్వారా ముత్తుస్వామి అంతిమ క్రియలకు కూడా డబ్బులు లేవన్న విషయాన్ని తెలుసుకున్న టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు తెలుసుకున్న వెంటనే ఒక పోస్ట్‌పెట్టిన గంట వ్యవధిలోనే రూ.10 వేలు దాతృత్వం కలిగిన దాతలు అందించగా, దాతల్లో అందుబాటులో ఉన్న కొందరిని తీసుకుని దివ్వెల శ్రీనివాసరావు అక్కడికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి అనంతరం ముత్తుస్వామి కుమార్తెలకు రూ.10వేలు అందించారు. కార్యక్రమంలో పోతుగంటి రామకోటేశ్వరరావు, పెరుమాళ్ల లక్ష్మీ శివన్నారాయణ, కాపుగంటి రత్తయ్య, దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు, దివ్వెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# 2000వేల మందికి పైగా విద్యార్థినులకు గర్భాశయ క్యాన్సర్ నిరోధక వ్యాక్సినేషన్

## -శభాష్ రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి -ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు

**తాడేపల్లి,జనవరి 14,ప్రభాతవార్త :** గర్భాశయ క్యాన్సర్ వల్ల భారతదేశంలో కొన్ని వేలమంది మహిళలు తమ జీవితాలను కోల్పోతుంటే విద్యార్థినులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి 2000మందికి పైగా



వ్యాక్సిన్లు వేయిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి వారి సేవలను శభాష్ అని ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అభినందించారు.బుధవారం ఉదయం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ప్రెసిడెంట్ శెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ప్రతినిధులు ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ను కలసి మెగా వ్యాక్సినేషన్ ప్రొగ్రామ్‌కు ముఖ్యఅతిధిగా రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ...ప్రాజెక్టు శక్తిపేరుతో రోటరీ క్లబ్ చేస్తున్న ఈ మహాత్కార్యానికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు.అలాగే డిఎంహెచ్ఓ గుంటూరు జిల్లా కార్యాలయానికి సమన్వయ పరచుకుంటూ ప్రభుత్వ నర్సులను,అంబులెన్స్‌లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యుడు,జనసేన నేత జొన్న రాజేష్,రోటరీ సభ్యులు గోపు నాగరాజు,శ్రీకాంత్,జగదీష్,కాట్రగడ్డ శివన్నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ పీనలైజేషన్ స్కీంను సద్వినియోగం చేసుకోండి : సిపి సంజయ్‌రత్నకుమార్

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 14,ప్రభాతవార్త :** ప్రజలు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్‌రత్నకుమార్ పేర్కొన్నారు. గడువు ముగిసిన తర్వాత ధరఖాస్తు చేయని వారు చట్ట విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగించేవారిపై ప్రస్తుత చట్టాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జారీ చేసినందున దానికనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనధికార భవనాలను క్రమబద్ధీకరించడం 'భవన క్రమబద్ధీకరణ పథకం-2025ను జారీ చేసిన జిఓఎంఎస్ 225, ఎంఎ అండ్ యుడి(ఎం) డిపార్ట్‌మెంట్,12.11.2025న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం అమలు చేసిందని ఈ పథకం కింద 1995 జనవరి 1వ తేదీ తర్వాత నుండి 2025 ఆగస్టు 31వ తేదీ వరకు నిర్మించిన అనధికార భవనాలు లేదా ఆమోదిత నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన అదనపు విస్తరణల క్రమబద్ధీకరణకు అర్హులని,అర్హులైన భవన యజమానులు పథకం 11.3.2026 లోపు ధరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుందని, ధరఖాస్తులు ఆన్‌లైన్ పోర్టల్ డబ్ల్యు.డబ్ల్యు. డబ్ల్యు. బిపిఎస్.ఎపి.జిఓవి.ఇన్ ద్వారా మాత్రమే సమర్పించాలని, ధరఖాస్తులను అర్హత కల్గిన లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్ ద్వారా తయారు చేసి,అవసరమైన పత్రాలతో కలిపి ఆన్‌లైన్ మాడ్యూల్‌లో అప్‌లోడ్ చేయాలని,ఈ పథకం కింద 31.12.1997కు ముందు నిర్మించిన భవనాలకు ప్రభుత్వం క్రమబద్ధీకరణ రుసుముపై 25 శాతం రాయితీ మంజూరు చేసిందని,దీని కోసం 31.12.1997 లోపు చెల్లించిన ప్రాపర్టీ టాక్స్ రసీదు జతపర్చాలని పేర్కొన్నారు.అర్హులైన అన్ని భవన యజమానులు నిర్ణీత గడువు లోపు ధరఖాస్తు చేసుకొని తమ భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గడువు ముగిసిన తర్వాత ధరఖాస్తు చేయని వారు లేదా చట్ట విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగించే వారిపై ప్రస్తుత చట్టాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జారీ చేసినందున దానికనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అత్యంత వైభవంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం

**మంగళగిరి, జనవరి 14, ప్రభాతవార్త:** మంగళగిరిలో పట్టణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం లో ఉదయం గోదా కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు కార్యక్రమంలో సుమారు 60 జంటలు కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు. అలాగే 15న సంక్రాంతి పండుగ స్వామివారి ఆలయ ప్రాంగణంలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ముఖ్యంగా హరిదాసులు, జంగం దేవరులు,



బుడబుక్కల వేషాలు, పిట్టల దొరలు, గంగిరెద్దుల విన్యాసాలతో శ్రీస్వామివారి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి సునీల్ తెలిపారు.

## జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావును కలిసిన కంకణాల

**మంగళగిరి, జనవరి 14, ప్రభాతవార్త:** జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం లో మంగళగిరి నియాజకవర్గ సీనియర్ నాయకులు కంకణాల శంకర్ పాల్గొని జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## భక్తి శ్రద్ధలతో శ్రీమహాచండీయాగం, మహాపూర్ణాహుతి

**గుంటూరు కల్చరల్,జనవరి 14,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ పాలకమండలి



సంయుక్తాధ్వర్యంలో విశ్వశాంతి,లోకకళ్యాణములను కాంక్షిస్తూ ధనుర్మాసాన్ని పురస్కరించుకొని గత 14రోజులుగా నిర్వహిస్తున్న చండీహోమం,మహా పూర్ణాహుతిని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.బొల్లేపల్లి సత్యనారాయణ,లలితాంబ దంపతులచే 11మంది వేదపండితుల ఆధ్వర్యంలో లక్ష్మీ మహాగణపతికి,నవగ్రహాలకు,రుద్రునికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,అలంకరణ జరిగాయి, కలశపూజ, లక్ష్మీగణపతి, రుద్ర,చండీహోమాలు నిర్వహించారు.108రకాల హోమద్ర వ్యాలతో మహాపూర్ణాహుతి నిర్వహించారు.భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు,ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,ఉపాధ్యక్షులు లంకా విజయబాబు, సూర్యదేవర వెంకటేశ్వరరావు,ప్రధానకార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శులు పుట్టగుంట ప్రభాకర్‌రావు,ఊటుకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నేడు క్రికెట్ టోర్ని విజేతలకు బహుమతి ప్రధానం

**ఎ కొండూరు, జనవరి 14, ప్రభాతవార్త :** 2026 సంక్రాంతి సందర్భంగా ఎ కొండూరు పోలీస్ ఫర్ సొసైటీ ఛాంపియన్ ట్రోఫీ ఈ నెల 12 నుండి దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఈ నెల 15న మధ్యాహనం 2 గంటలకు మండలంలోని కంభంపాడు జడ్పీ హైస్కూల్ ప్లేగ్రౌండ్‌లో క్రికెట్ ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని ఎస్సై గంధం మహాలక్ష్ముడు బుధవారం మీడియాకు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలైన క్రీడాకారులకు ఎన్‌టిఆర్ జిల్లా డిసిపి మైలవరం ఎస్‌పి తిరువూరు సిఐ కృష్ణారావుపాలెంలోని నాగసింధు స్పిన్నింగ్ మీల్స్ ఎండి చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని ఎస్సై మహాలక్ష్ముడు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతి ఒక్క టీమ్ మెంబర్, క్రీడాకారులు పాల్గొనాలని ఇంకా ఇటువంటి కార్యక్రమాలు వివిధ పండుగల సందర్భాల్లో ప్రతి ఒక్కరి సహకారంతో కొనసాగిస్తూ క్రీడల ప్రాముఖ్యత పండుగల ప్రాముఖ్యతను చాటిచెప్పి సమాజంలో శాంతి సౌభాగ్యం సమైక్యత సమగ్రతను కాపాడుకుందామని ఎస్సై జి.మహాలక్ష్ముడు తెలిపారు.



## వీధి కుక్కల దాడులపై సుప్రీంకోర్టు ఆగ్రహంపై

**ఎ కొండూరు, జనవరి 14, ప్రభాతవార్త :** వీధి కుక్కల దాడులపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహంపై ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండల ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కుక్కల దాడిలో ఎవరైనా గాయపడినా లేదా మృతి చెందినా స్థానిక అధికారులు కుక్కలను పోసించేవారే బాధ్యత వహించాలని కోర్టు స్పష్టంగా పేర్కొటాన్ని బాధితులు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కుక్కలపై ప్రేమ ఉన్నవారు ఇళ్లకు తీసుకెళ్ళాలని ప్రజలకు భయపెట్టేలా రోడ్లపై వెళుతున్న ప్రజలపై దాడులు చేసి గాయపర్చడం మృతి చెందడం లాంటి దుర్ఘటనల పట్ల సుప్రీంకోర్టు తీవ్రంగా ఆగ్రహిస్తూ బాధితులకు భారీ నష్టపరిహారం చెల్లించేలా ఆదేశిస్తామని సుప్రీంకోర్టు హెచ్చరించడం పట్ల మండల ప్రాంత ప్రజలు స్వాగతించారు.

## సంక్రాంతిశుభాకాంక్షలు తెలిపిన మండల తెదేపా అధ్యక్షులుమంచినేని రాజా

**అమరావతి జనవరి 14 ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సందర్భంగా మండల తెలుగుదేశం అధ్యక్షుడు మంచినేని రాజా మండల కూటమి నాయకులకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు గ్రామ ప్రజలందరికీ భోగి సంక్రాంతి కనుమపండుగ శుభాకాంక్షలు తెలిపారు. మన దేశం మన రాష్ట్రం మన మండలంలోని అన్ని గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆయన కోరారు. మండలంలో టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాజా అన్నారు.

## జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**వత్సవాయి, జనవరి 14, ప్రభాతవార్త :** లింగాల గ్రామంలో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఉదయాన్నే భోగి మంటలు



వేసి, ముగ్గుల పోటీలు, పిల్లల కోలాటములు, చిన్నారులకు భోగి పళ్ళు పోయుట, గోశాల సందర్శన, అనంతరం శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి గుడిలో పూజా కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆ క్రమంలో ముగ్గుల పోటీలకు ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాల నుండి విశేషంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలతో గతంలో ఎన్నడూ లేని విధంగా జరిగిన ముగ్గుల పోటీల అనంతరం నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో విజేతలకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ అండ్ మైనింగ్ శాఖామాత్యులు శ్రీ కొల్లు రవీంద్ర , కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం , తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాజకీయ కార్యదర్శి తొండపు దశరథ జనార్ధన్, ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ సభ్యులు, రాష్ట్ర అధికార భాష సంఘం చైర్మన్ విక్రమ పూల, జయప్రద ఫౌండేషన్ సభ్యులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించారు.

## తోలు బొమ్మలాట కళాకారుడు మృతి

**అద్దంకి, జనవరి 15, ప్రభాతవార్త :** పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో బొమ్మలాట కళాకారుడు కోటిలింగాలు బుధవారం మృతిచెందారు. ఆయన మృత దేహానికి స్థానిక కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందించారు.

## వైకాపా ఆధ్వర్యంలో ఘనంగా బోగి వేడుకలు

**అద్దంకి, జనవరి 14, ప్రభాతవార్త :** సంక్రాంతి సంబరాలలో భాగంగా బుధవారం తెల్లవారుజామున పట్టణంలోని బంగ్లారోడ్డు సంగం డైరీ సమీపంలో వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా బోగి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బోగిమంటను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ కుటుంబ సమేతంగా హాజరు అయ్యారు. సంప్రదాయ బద్దంగా జరిగిన వేడుకలును అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు వైసిపి నాయకులతోపాటు పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధకృష్ణమూర్తి, మండల పార్టీ కన్వీనర్ గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డితోపాటు వైసిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు

## కన్నుల పండువగా గోదాదేవి కల్యాణం

**గుంటూరు విద్య జనవరి 14 ప్రభాతవార్త:** గుంటూరు స్థానిక సంగడిగుంట మంత్రి వారి వీధిలోని అయ్యప్ప రెసిడెన్సి నందు బుధవారం గోదా సమేత వేణుగోపాల స్వామి వారి కల్యాణోత్సవం వేద పండితులు తాతాచార్యుల వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగినది.తోలుత విగ్రహాలను మేళ తాళాలతో సంగడిగుంట పురవీధుల్లో ఊరేగించినారు.తాతాచార్యుల వారు గోదా కళ్యాణం యొక్క విశిష్టతను తెలియజేస్తూ, గోదాదేవి అకుంఠిత దీక్షతో అద్భుతమైన వ్రతమును ఆచరించి, భగవంతుని ఎలా ప్రసన్నం చేసుకోవాలో తన ఆచరణతో చూపించిందని అన్నారు.తన ఆచరణతో విగ్రహ స్వరూపుడైన భగవంతుణ్ణి కదిలేట్లు చేసుకున్నది. ఇదే అమ్మవారి యొక్క గొప్పతనమని, మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని అది దైవమని విశ్వసించి, స్వామి వారిని ప్రసన్నం చేసుకుందని తెలిపారు. చిన్నారులు గోదాదేవి అలంకరణలతో అలరించినారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కళ్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మద్ది రవికుమార్, మహంకాళి శ్రీనివాసరావు,నాగరాజు, శేఖర్,అనిల్, రాము, సురేష్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, జనవరి 14, ప్రభాతవార్త :** దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో భోగి మంట వెలిగించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్ కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ పల్లె సంస్కృతి, గ్రామీణ కళలు, ప్రజల ఐక్యతను చాటే గొప్ప పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా యువతకు మన సంప్రదాయాలపై అవగాహన మరింత పెరుగుతుందని తెలిపారు. డాక్టర్ లక్ష్మీ, మహిళలు భోగి మంటల చుట్టు పాటలు పడుతూ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి- సుబ్బారావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ(చిన్నా), మాజీ ఎంపీపీ పూసల సంజీవయ్య, కర్ణ శ్రీను, ఇత్తడి దినకర్, కనకం శ్రీనివాసరావు, వాసు, దేవతి మహానంది, బొగ్గవరపు సుబ్బారావు, వార్డు కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, మహిళలు శోభారాణి, నాగమణి, అనూష, ఇందిరా, నాగలక్ష్మీ, సునీత, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## నోబుల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**గుంటూరువిద్య, జనవరి14, ప్రభాతవార్త:** నోబుల్ టీచర్స్ అసోసియేషన్ తమ సభ్యుల సభ్యత్వంలో



గుంటూరు జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలనీ గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు అసోసియేషన్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ డైరీ , క్యాలెండర్లను ఆవిష్కరింపజేసిన సందర్భంగా పిల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అనుబంధ సంఘమైన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదులో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ కు తన వంతు సహకారం అందిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. హైమారావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పి సాయి విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి ఎన్. భాస్కరరావు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పి లలిత బాబు, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కూరపాటి రాజా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ మేయర్ చుక్కా యేసురత్నం మృతి పట్ల అవగాహన సంస్థ దిగ్భ్రాంతి

**గుంటూరు కల్చరల్,జనవరి 14,ప్రభాతవార్త :** గుంటూరు నగర మేయర్‌గా విద్యావేత్తగా విశిష్ఠ సేవలందించిన చుక్కా యేసురత్నం మృతిపట్ల అవగాహన సంస్థ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.నగర మేయర్‌గా గుంటూరు నగరాభివృద్ధిలో తనదైన ముద్రవేసుకొని ఎప్పటికీ గుర్తిండిపోయే పనులు చేశారన్నారు. జంతుశాస్త్రంలో అద్భుతంగా బోదించేవారని మంచి విద్యావేత్తగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారని అవగాహన సంస్థ నివాళులర్పి స్తుంది. ఆయన పార్థివదేహాన్ని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి,సంస్థ సభ్యులు, తదితరులు సందర్శించి,కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.



## అన్ని పండుగల్లోకి అగ్రతాంబూలం సంక్రాంతిదే

**గుంటూరు కల్చరల్,జనవరి 14,ప్రభాతవార్త :** తెలుగువారి సంస్కృతీ సాంప్రదాయాలకు అద్దం పడుతూ ఆధునిక హంగులను సైతం సదాచారం వైపు నడిపించే పండుగ సంక్రాంతి అని అన్ని పండుగల్లోకి అగ్రతాంబూలాన్ని అందుకునేది సంక్రాంతేనని అవగాహన సంస్థ రెండోరోజు నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న కళాకారులు,గాయకులు అభిప్రాయ పడ్డారు.సంస్థ కార్యాలయంలో అవగాహన సంక్రాంతి వేడుకలను సినీదర్శకుడు కె.జయకుమార్ ప్రారంభిం చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అంటే వెలుగు,సంక్రాంతి అంటే కొత్తదైన వెలుగు అని మన జీవితాల్లో కొత్త వెలుగు నిండాలని కోరుకుంటూ చేసుకునే సమిష్టి ఆరాధన సంక్రాంతి అన్నారు. పలువురు సంస్థ సభ్యులు,కళాకారులు, గాయకులు తమ కామెడీ స్కిట్స్,హాస్య, వ్యంగ్య సంభాషణలు,



ప్యారడీలు, భక్తియుక్తమైన మాటలు,పాటలతో అలరించారు. సంస్థ సభ్యులు మిఠాయిలు పంచుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపు కున్నారు. కార్యక్రమంలో గాయనీ గాయకులు రాజశేఖర్, సాయిబాబు,గఫూర్, రాజ్యలక్ష్మీ, అనురాధ, ఘనశ్యామాచార్యులు, తదితరులు అందర్ని అలరించారు.

## వామపక్షాల ఆధ్వర్యంలో జీవో ప్రతులు దగ్ధం

**పొదిలి, జనవరి 14, ప్రభాతవార్త :** మెడికల్ కాలేజీల పబ్లిక్ ప్రైవేటు, పార్టనర్‌షిప్(పీపీపీ) విధానాన్ని వ్యతిరేకిస్తూ కొత్తగా అమలు చేసిన విబి రామ్‌జీ( ఉపాధి) చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ కొనకనమిట్లలో బుధవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మెడికవర్ కాలేజీలను ప్రభుత్వమే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి కే.కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి పి.కొండయ్య, నాయకులు సీహెచ్ పెద్ద శిద్దయ్య, వెంకటేశ్వర్లు, పి.కాంతారావు, శ్రీనివాసులు, వెంకట నారాయణ, సీఐటీయు కార్యదర్శి ఏ.శ్రీను, బాలనర్సయ్య, వెంకటరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

**పొదిలి సీపీఐ ఆధ్వర్యంలో జీవో ప్రతులు దగ్ధం:** పొదిలి పెద్ద బస్టాండ్ సెంటర్‌లో మెడికల్ కాలేజీల పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ కార్యదర్శి వెంకటరత్నం ఆధ్వర్యంలో భోగి మంటల్లో జీవో కాలపీలను వేసి దగ్ధం చేసి నిరసన తెలిపారు.

## ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య

**వెలిగండ్ల, జనవరి 14, ప్రభాతవార్త:** ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన వెలిగండ్లలో చోటు చేసుకుంది. ఎస్సై కృష్ణ పావని తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రమైన వెలిగండ్ల గ్రామానికి చెందిన కారుమంచి దస్తగిరి వెలిగండ్ల గ్రామానికి సమీపంలోని ఒక నీటి కుంట వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం.

## ఇర్మియా మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు

**దర్శి, జనవరి 14, ప్రభాతవార్త :** దర్శి మండలంలోని బొట్లపాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీనియర్ టీడీపీ నాయకుడు ఇర్మియా(63) గుండెపోటుతో మరణించగా, సమాచారం తెలుసుకున్న దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు బొట్లపాలెం గ్రామానికి వెళ్లి ఇర్మియా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇర్మియా కుటుంబ సభ్యుల్ని పరామర్శించి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సందీప్, బాచిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రా విజేతలకు బహుమతులు అందజేత

**అమరావతి, జనవరి 14, ప్రభాతవార్త :** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బీబీజీ) సంక్రాంతి పండుగ వేళ తమ వినియోగదారులకు నిర్వహించిన లక్కీ డ్రా బహుమతులను సీఎండీ ఎం.వి. మల్లికార్జున్ రెడ్డి బుధవారం అందించారు. "ఫ్రీ రిజిస్ట్రేషన్ నుండి ఫ్రీ ప్లాట్ వరకు" అనే ఈక్యాంపెయిన్‌లో బెవర్లీ హిల్స్ కాజా, ఫార్చ్యూన్ ఎంపైర్ సిటీ (చలివేంద్రపాలెం), క్యాపిటల్ వెస్ట్ (కొండపావులూరు)లలో ప్లాట్లు కొనుగోలు చేసిన మొదటి 100 మంది కస్టమర్ల నుంచి లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేశారు. సంస్థ సీఎండీ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ "పారదర్శకత, కస్టమర్ల సంతృప్తికే తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని, వేగంగా అభివృద్ధి చెందుతున్న అమరావతి సమీపాన సామాన్యులకు కూడా ప్లాట్ సొంతం చేసుకునే అవకాశం కల్పించడమే లక్ష్యమన్నారు. ఈ డ్రాలో మాచర్లకు చెందిన వి.కిరణ్ అదృష్ట విజేతగా నిలిచారు. కొత్తగా ప్లాట్లు కొనుగోలు చేసే వారికి ఉచిత రిజిస్ట్రేషన్: ప్లాట్ కొనుగోలుపై ఫ్రీరిజిస్ట్రేషన్, గడువులోగా ప్లాట్ బుక్ చేసుకుంటే 55 అంగుళాల భారీ స్మార్ట్ ఎల్ఈడీ టీవీని ఉచితంగా అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సహచరులు పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు పాల్గొన్నారు.



## అమేజాన్ ఇండియా గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ 2026 ప్రారంభపు డీల్స్ ఇప్పుడు లైవ్‌లో

**అమరావతి, జనవరి 14, ప్రభాతవార్త :** తమ గ్రేట్ రిపబ్లిక్ సెట్ 2026 జనవరి 16న ఉదయం 12:00 గంటల నుండి ప్రారంభమవుతుందని అమేజాన్ ఇండియా ప్రతినిథులు తెలిపారు. స్మార్ట్ ఫోన్లు, ప్యాషన్లు, బ్యూటీ హోమ్ అండ్ కిచెన్, వినియోగదారు ఎలక్ట్రానిక్స్, పెద్ద ఉపకరణాలు, కిరాణా సరుకులు, రోజూ వారి అవసరాలు ఇంకా ఎన్నో విస్తృత శ్రేణి ఎంపికల్లో ఉత్తేజభరితమైన కొత్త ఆవిష్కరణలు గొప్ప డీల్స్‌లో ఈ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్‌తో కొనుగోళ్లు చేయవచ్చన్నారు.

## కాలిఫోర్నియా బాదంకు అనన్య పాండే ప్రమోషన్

**విజయవాడ, జనవరి 14, ప్రభాతవార్త :** నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభవేళ 'కొత్త సంవత్సరం, కొత్త నేను" అనే ఆలోచనతో కాలిఫోర్నియా బాదం తీసుకోవాలని రికమండ్ చేస్తోందని కాలిఫోర్నియా బాదం ప్రతినిథులు తెలిపారు. ఉదయం దినచర్యలో భాగంగా శక్తి సహజ వనరు అయిన బాదంతో రోజంతా ఉత్సాహంగా ఉంటుందన్నారు. చర్మ ఆరోగ్యానికి మేలు చేసే యాంటీఏజింగ్ లక్షణాలను అందిస్తాయన్నారు.

## ఘనంగా భోగి పండుగ వేడుకలు

**కొనకనమిట్ల, జనవరి 14, ప్రభాతవార్త :** మండలంలో భోగి పండుగ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వేకువ జామునుంచే పెద్ద ఎత్తున ఇళ్ల ముంగిట భోగి మంటలు వేసి పెద్దలు, చిన్నారులు, యువకులు చలి కాచుకుంటూ సంతోషాన్ని పంచు కున్నారు. కొనకనమిట్ల, గొట్లగట్టు, చిన్నారికట్ల, పెద్దారికట్ల, మునగపాడు, నాగరాజుకుంట, ఎదురాళ్లపాడు గ్రామాలతో పాటు పలు గ్రామాలలో భోగి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. తాటాకులు, రేగి తొడుగులు, వివిధ కపలతో భోగి మంటలు వేశారు. మహిళలు ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. పోటీ పడి ఒకరికి మించి ఒకరు ప్రత్యేకంగా ముగ్గులు వేశారు. ఉదయం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.



# అమరావతి గ్రౌండ్స్‌లో భోగి సంబరాలు

**కనిగిరి, జనవరి 14, ప్రభాతవార్త :** కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్‌లో బుధవారం ఉదయం పండుగ వాతావరణందో రద్దీ రద్దీగా మారింది. భోగి పండుగను పురష్కరించుకుని ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భోగి సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. అమరావతి గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన భోగి మంటల కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కుటుంబ సభ్యులతో పాటు కూటమి శ్రేణులు పాల్గొని సంప్రదాయ పద్దతిలో భోగి మంటలు వెలిగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ భోగి పండుగతో ప్రారంభమైన సంక్రాంతి శుభ వేడుకలు ప్రతి ఇంటికి సంతోషాన్ని, శాంతిని అందించాలని కోరుకుంటున్నాను. రైతులు సుభిక్షంగా ఉండాలి, పంటలు బంగారంలా పండాలి అని ఆకాంక్షించారు. స్థానిక ప్రజల పాల్గొనుక, నాయకుల సమూహం, సాంప్రదాయ సంబరాలతో కనిగిరి పట్టణంలో భోగి వేడుకలు విశేషంగా నిలిచాయి. కార్యక్రమంలో కనిగిరి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, కనిగిరి మున్సిపాలిటీ తెలుగు యువత అధ్యక్షుడు అచ్చాల రవి, పట్టణ కార్యకర్తలు పాతూరు నాగ, గుడిపాటి ఖాదర్, షేక్ ఖాజా రెహమాన్, వెన్న శ్రీనివాసరెడ్డి, ఐవి నారాయణ, గాయం తిరుపతిరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, కొల్లూరి శ్రీనివాసులు, బి.రామ సుబ్బారెడ్డి, నజముద్దిన్, కోట సురేష్, పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, మోహన మురళి, పైడిమర్రి సత్యనారాయణ, రంగ, కాంట్రాక్టర్ ప్రసాద్‌రెడ్డి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చైల్డ్ హోమ్‌లో ఘనంగా భోగి వేడుకలు

**పొన్నూరు, జనవరి 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలోని చైల్డ్ హోమ్‌లో బుధవారం వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత




ఉదయాన్నే భోగి మంటల నుంచి ప్రారంభమైన వేడుకలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందోత్సాహాల నడుమ జరిగింది. ఈ సందర్భంగా వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ భోగభాగ్యాలతో ప్రపంచంలోని తెలుగు ప్రజలు వర్ధిల్లాలని, పండుగ వేళలో మానవత్వం, సామరస్యం పరిఢవిల్లాలని, దైవాధారితి చిన్నారుల సమక్షంలో వేడుక నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. తమకు ఎవరూ లేరనే భావన చిన్నారుల్లో కలగకూడదనే ఉద్దేశంతోనే చైల్డ్‌హోమ్‌లో ఈ వేడుకలను నిర్వహించినట్లు చెప్పారు. సమాజంలోని పిల్లలందరికీ పండుగ వేళ విలువలను, సమాజం పట్ల బాధ్యతను పంచడమే నిజమైన సంక్రాంతి అని చెప్పారు. అయితే ఈ రోజుల్లో జూదం, పేకాట, కోడిపందాలు లాంటి వ్యసనాలు పండుగ సంప్రదాయాలుగా మారడం దురదృష్టకరమన్నారు. ఈ వ్యసనాలను పండుగ వేళల్లో పాలకులు విచ్చలవిడిగా ప్రోత్సహించి సొమ్ము చేసుకోవడం సిగ్గు చేటని చెప్పారు. ముక్కుపచ్చలారని చిన్నారుల సైతం గంజాయి, బెట్టింగులు వంటి వ్యసనాల బారినపడి జీవితాలను నాశనం చేసుకొంటున్నారన్నారు. ఇకనైనా తెలుగువారికి సహజమైన ఆత్మీయత, సహకార భావాలను గుర్తెరిగి, పండుగలను మంచి సంప్రదాయాలుగా, అభివృద్ధికరమైన తీపి జ్ఞాపకాలుగా సమాజానికి మిగిల్చే మంచి సంప్రదాయాలు చేపట్టాలన అంబటి పిలుపనిచ్చారు. అనంతరం కుటుంబాల, బంధు మిత్రుల, ఆత్మీయుల భావోద్వేగాలకు నోచుకోని అనాథ చిన్నారులతో కలిసి డ్యాన్స్ చేసి వారిలో భావోద్వేగాన్ని నింపి, వారితో అల్పాహారం భుజించారు. పండుగను తమ చెంతకు చేర్చిన అంబటికి చిన్నారులు తమ మాట, ఆట, పాటలతో కృతజ్ఞతలు తెలిపారు. చైల్డ్‌హోమ్‌లోని పిల్లలకు, సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అంబటి రాఘవయ్య, చింతలపూడి మురళీకృష్ణ, సౌపాటి శ్రీధర్, పఠాన్ షరీఫ్, కూరపాటి సాంబశివరావు, కూచిపూడి మరియరాణి, షేక్ మౌలాలి, రుద్రపాటి నాగేశ్వరరావు, తురిమెళ్ళ రాజశేఖర్, చుండూరు వీరయ్య, గణిపిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కళలను,కళాకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది

## - ప్రముఖ పారిశ్రామిక వేత్త గుదిబండి చిన వెంకటరెడ్డి

**కొల్లిపర,జనవరి 14 ప్రభాతవార్త:** కళలు రాను రాను అంతరించి పోతున్నాయని వాటికి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రముఖ పారిశ్రామిక వేత్త గుదిబండి చిన వెంకటరెడ్డి పేర్కొన్నారు,మండల కేంద్రం కొల్లిపర అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలోని శ్రీకళానిలయం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు సందర్భంగా సంక్రాంతి సాంస్కృతిక సంబరాలు ఆనందోత్సాహాల మద్య ఘనంగా ప్రారంభమయ్యాయి. డాక్టర్ సి. నారాయణరెడ్డి ,అన్నపరెడ్డి శివరామిరెడ్డి స్మారక కళా ప్రాంగణంలో గ్రామపెద్దలు కూరపాటి రవిశేఖర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసారు. ఎస్. ఎల్. బి కూచిపూడి కళానిలయం హైదరాబాద్ వారిచే నృత్యగురువు డాక్టర్ వినీలరావు శిష్య బృందం చే నిర్వహించిన కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శనను ప్రేక్షకులు కనులారా వీక్షించారు. తదనంతరం అమృతలూరు ఎంపీడీఓ కార్యాలయంలో పరిపాలనాధికారిగా పనిచేస్తున్న భీమవరపు మధుసూధనరెడ్డిని శ్రీకళానిలయం కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. తరువాత 2024-25 విద్యాసంవత్సరంలో పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు కీర్తిశేషులు గుదిబండి కృష్ణారెడ్డి స్మారక ప్రతిభాపురస్కారం అందించారు. ఈ సందర్భంగా చిన వెంకటరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వటంలో తప్పులేదు గాని సంస్కృతీ సంప్రదాయాలను, బంధుత్వాలను వారికి తెలియచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో శ్రీకళానిలయం అద్యక్షులు జొన్నల అమ్మిరెడ్డి, శ్రీకళానిలయం కార్యదర్శి బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి, కోశాధికారి గుదిబండి మహేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షులు ఆరిమండ పెద





నాగిరెడ్డి, సహాయ కార్యదర్శి అన్నవరపు రమేష్, ఆరిమండ శివశంకరరెడ్డి, భీమవరపు శివకోటిరెడ్డి, జొన్నల శ్రీనివాసరెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి

## ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

**పొన్నూరు, జనవరి 14, ప్రభాతవార్త:** రానున్న కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు, మళ్ళీ అధికారంలోకి వచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో



కృషి చేయాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి తనను కలిసిన నాయకులకు సూచించారు. పలువురు వైకాపా నాయకులు బుధవారం లేళ్ళ అప్పిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. నాయకులు, అప్పిరెడ్డి మధ్య పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యల గురించి కొద్ది సేపు ముచ్చటించారు. అధికార పార్టీ వైఫల్యాలలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరారు. ప్రజలు కూడా ఎందుకు టిడిపిని గెలిపించామా..? అనుకొంటున్నారని, ఇప్పటికే ప్రజలకు కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందన్నారు. సరైన సమయంలో సరైన రీతిలో బుద్ది చెప్పేందుకు సిద్దంగా ఉన్నట్లు అప్పిరెడ్డి నాయకులకు వివరించారు. అప్పిరెడ్డిని కలిసినవారిలో పొన్నూరు నియోజకవర్గ ముస్లీం మైనార్టీ నాయకుడు షేక్ నాజర్, ప్రత్తిపాడు, తెనాలి నియోజకవర్గాల పరిశీలకులు షేక్ గులాం రసూల్, రాష్ట్ర బీసీసెల్ జనరల్ సెక్రటరీ ఒర్పు శ్రీనివాసరావు తదితరులున్నారు.

# వైభవంగా ముగిసిన ధనుర్మాస ఉత్సవాలు

**వట్టిచెరుకూరు, జనవరి 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మేజర్ పంచాయతీ గ్రామం ముట్లూరులో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న ధనుర్మాస వ్రత మహోత్సవాలు బుధవారంతో వైభవంగా ముగిశాయని దేవాలయ ప్రధాన అర్చకులు డి. వి. రమణాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానంలో రాజ్యలక్ష్మి అమ్మవారిని ప్రత్యేక దుస్తులతో అలంకరించి ప్రధాన అర్చకులు హైందవ సంప్రదాయ పద్ధతిలో విశేష పూజలు, అమ్మవారికి భోగి పళ్ళు పోసి పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలో 100 మంది చిన్నారులు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు. గత నెల 16వ తేదీన



ప్రారంభమైన ధనుర్మాసం నేటితో ముగిసిందన్నారు. దేవస్థానంలో నెల రోజులపాటు నిర్వహించిన ధనుర్మాస పూజా కార్యక్రమాలకు అంజనీ కోటా శ్రీనివాసరావు, గోలి వేణుగోపాలరావు, జాలాది వెంకట్రామయ్య, ధూళిపాళ్ల ఇందిరా ప్రియదర్శిని, మేడికొండూరు కిరణ్ కుమార్, మొవ్వ రాజేష్, తదితర దాతలు ఆర్థిక సహాయ సహకారాలు అందించారని చెప్పారు.

# సంక్రాంతివేడుకల్లో భాగంగా భగవద్గీత కంఠస్థ పోటీలు

**తెనాలి టౌన్ జనవరి14(ప్రభాతవార్త):** సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించేందుకు భగవద్గీత కంఠస్థ పోటీలు దోహదపడతాయని, దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి, హరి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక రామలింగేశ్వరపేటలోని శ్రీ



రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భగవద్గీత కంఠస్థ పోటీలను మరియు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగవద్గీత పోటీలలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలకు నిర్ణీతగా ప్రమీల, వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి, హరిప్రసాద్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ విశిష్టతను పిల్లలకు తెలియజేసేందుకు ఆలయంలో మూడు రోజులపాటు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. భోగి పండుగ సందర్భంగా పిల్లలకు భగవద్గీత కంఠస్థ పోటీ నిర్వహించడం జరిగిందని, అనంతరం భోగిపళ్ళు పోసి ఆశీర్వదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వడ్లమూడి రాఘవేంద్ర వరప్రసాద్, స్థానికులు శైలజ, బాలకృష్ణ మాస్టర్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# కొల్లిపరలో కన్నుల పండువగా గోదాదేవి కళ్యాణం

**కొల్లిపర,జనవరి 14 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి, భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం గోదాదేవి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. బోగి పండుగ సందర్భంగా స్వామికి వేకువజామున విశ్వక్సేన పూజ, గోక్షీరంతో స్నపన వంటివి ప్రత్యేక



పూజలు చేసారు. గజేంద్ర మోక్షంలో విష్ణుమూర్తి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గోదాదేవి శ్రీరంగనాధునిలో ఐక్యమైన పవిత్ర దినం బోగిరోజు కావటంతో పండితులు గోదాదేవి కళ్యాణం నిర్వహించటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి : తహసీల్దార్

**వట్టిచెరుకూరు, జనవరి 14, ప్రభాతవార్త :** ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా మండలం మెజిస్ట్రేట్, తహసిల్దార్ క్షమారాణి బుధవారం మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగను ప్రజలంతా సుఖసంతోషాలతో, భోగభాగ్యాలతో, సిరిసంపదలతో తులతూగుతూ జరుపుకోవాలని ఆకాంక్షించారు. తొలి రోజు భోగి మంటలతో, రెండో రోజు సంక్రాంతి పొంగలి, పిండివంటలు, పితృదేవతలు, దేవుళ్ల పూజలతో, మూడో



రోజు కనుమను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలని సూచించారు. ఈ పండుగలు ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, సమృద్ధిని తీసుకురావాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ తహసిల్దార్ క్షమారాణి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొల్లూరు పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా కోటేశ్వరరావు

**కొల్లూరు, జనవరి 14 (ప్రభాతవార్త) :** కొల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్సైగా పి. కోటేశ్వరరావు బుధవారం ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను మండల ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు. మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# అందరికీ మంచి జరగాలి

**వట్టిచెరుకూరు, జనవరి 14, ప్రభాతవార్త :** సంక్రాంతి పర్వదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు ప్రతిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారంప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. భోగి భోగ భాగ్యాలను, సంక్రాంతి సుఖసంతోషాలను, కనుమ కమ్మని అనుభూతులను మీకు అందించాలని, అవి మీ జీవితాంతం వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీకు మరియు మీ కుటుంబ సభ్యులందరికీ భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# పండుగ వేళ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల మోములో ఆనందం బకాయిలు విడుదల పట్ల సంబరాలు

**వట్టిచెరుకూరు, జనవరి 14, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు కరువు బత్యం బకాయిలు రూ.1100 కోట్లు విడుదల చేయటం హర్షదాయకమని పెన్షనర్లు పేర్కొం టున్నారు. బుధవారం పెన్షనర్లు ప్రభాతవార్తా ప్రతినిధితో మాట్లాడుతూ..సంక్రాంతి పండుగకు బకాయిలు విడుదలతో పాటు వారి ఖాతాలో కూడా నిధులు జమ్మయాయని, పండుగను పెన్షనర్లం దరూ ఆనందంగా జరుపుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. పిఆర్సి కమిషన్ను వెంటనే నియమించి 30 శాతం కరువు భత్యం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఆనాడు వైసిపి ప్రభుత్వం ఇవ్వవలసిన బకాయిలను ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అవ్వడం అభినందనీయ మన్నారు. 2018 జూలై నుంచి 2020 నవంబర్ 4వ తేదీన ప్రభుత్వ ఉత్తర్వులు జీవో నెంబర్ 94 ద్వారా విడుదల చేశారన్నారని గుర్తుచేసారు 3.144 శాతం 30 నెలల అరియర్స్ ను మూడు విడతల్లో చెల్లించాలని ప్రభుత్వ ఉత్తర్వులు 94లో వివరించారని తెలిపారు. ప్రస్తుతం కరువు భత్యం బకాయిలు విడుదల చేయడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.25 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులకు, 2.70 లక్షల మంది పెన్షనర్లకు మరియు మున్సిపల్ ఉద్యోగులకు ఆర్థిక లబ్ధి చేకూరనుందని వివరించారు. దీని వల్ల ఉద్యోగులు, పెన్షనర్లలో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సరెండర్ లీవ్స్, బిల్లులు కూడా క్లియర్ చేయాలని కోరారు. అలాగే ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగుల పిఆర్సి కమిషన్ ను వెంటనే నియమించాలని కోరారు. మధ్యంతర భృతి ప్రకటిస్తారని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లంతా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు కు పిఆర్సి ప్రకటిస్తానని చెప్పిన హామీ మేరకు ప్రకటించి, 30 శాతం కరువు భత్యాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. పాత కరువు బత్యం బకాయి నిధుల విడుదల ప్రభుత్వం తీసుకున్న ఈ సానుకూల నిర్ణయం ఉద్యోగ వర్గాల్లో సంతోషాన్ని నింపిందన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ఇలాంటి నిర్ణయాలు కొనసాగించాలని వారు కోరారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న పిఆర్ సి కమిషన్ నియామకం మధ్యంతర భృతి చెల్లింపు ఇలాంటి సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం స్పందించాలని కోరారు.

# శ్రీనివాసుని సన్నిధిలో చిన్నారులకు భోగిపళ్ళు వేడుకలు

**తెనాలి మున్సిపాలిటీ జనవరి14(ప్రభాతవార్త):** పట్టణములోని వైకుంతపురంలో వేంచేసిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత



శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు బుధవారం సంక్రాంతి పండుగలు భాగంగా తొలిరోజు భోగి పండుగను పురస్కరించుకొని చిన్నారులకు భోగిపళ్ళ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొనగా ఆలయ కార్య నిర్వహణ అధికారి మంతెన అనుపమ ఆధ్వర్యంలో, దేవస్థాన అర్చకులు చిన్నారులకు వేదాశీర్వచనం అందించి అనంతరం భోగి పళ్ళు పోశారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి అనుపమ మాట్లాడుతూ, భోగి అనగానే మనకు గుర్తుకు వచ్చేది భోగి పండ్లు అని, అపురూపమైన పసితనానికి దిష్టి తగలకుండా, అన్నిఆనందాలు పిల్లలకు లభించాలని ఆశీర్వదించేవే భోగిపండ్లు అని, ఆరోగ్యం ఆనందం అనే భాగ్యాలను తెచ్చేది భోగి పండుగ అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# కొల్లూరులో డాక్టర్ కనగాల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**కొల్లూరు, జనవరి 14 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరు గ్రామంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ కనగాల మధుసూధన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలు గ్రామ ప్రజలను



విశేషంగా ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడి పందాలు, భోగి మంటలు, కోలాటాలు, కబడ్డీ పోటీలు, బుర్రకథలు, పిట్టల దొరలు వంటి సంప్రదాయ కార్యక్రమాలతో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామీణ సంస్కృతి ఉట్టిపడేలా జరిగిన ఈ కార్యక్రమాలకు మహిళలు, పిల్లలు, పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై సంబరాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కనగాల మధుసూధన్ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమంతో పాటు హిందూ సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎప్పుడో మరిచిపోయిన కోలాటాలు, ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీలు, బుర్రకథలు, హరిదాసులు, కోడి పందాలు, భోగి మంటలు, ట్రాక్టర్ పోటీలు వంటి కార్యక్రమాలను తిరిగి ప్రజల్లోకి తీసుకువచ్చామని అన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రజల అందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు డాక్టర్ కనగాల మధుసూదన్‌ప్రసాద్ తెలియజేశారు.

# చోడాయపాలెం ఎస్ఐగా జగజ్జీవన్‌రావు

**రేపల్లె, జనవరి 14, ప్రభాతవార్త:** రేపల్లె రూరల్ మండలంలోని చోడాయపాలెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా కుంభా జగజ్జీవన్‌రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఉత్తర్వుల మేరకు జగజ్జీవన్‌రావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షిస్తానని చెప్పారు. పోలీసులకు ప్రజలు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు.



# గుండె నొప్పితో వీఆర్ఏ మృతి

**వట్టిచెరుకూరు, జనవరి 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వింజనంపాడు గ్రామంలో వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న లింగాల ముసలయ్య (65) గుండె నొప్పితో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల తహసీల్దార్ క్షమారాణి, ఆర్ఐ విజయ్ కుమార్, తోటి వీఆర్ఏలు సంతాపం తెలిపి, కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు.



మృతునికి భార్య, వివాహమైన ఇరువురు కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. వీఆర్ఏ ముసలయ్య గ్రామ ప్రజలకు అండగా ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరించేవారని, అతని మరణం గ్రామానికి తీరని లోటని పలువురన్నారు. మట్టి ఖర్చుల నిమిత్తం స్థానిక ఆర్ఐ విజయ్ కుమార్ తహసిల్దార్ క్షమారాణి ఆదేశాల మేరకు రూ. 10వేలును మృతుని భార్యకు అందజేశారు. కార్యక్రమంలో వీఆర్వో ధనుంజయచారి, వీఆర్ఏలు కూరపాటి నరేష్, ఆరుమళ్ళ మత్తయ్య, భావనాసి చింతయ్య, నరసింహారావు, గోబి దేశి ప్రభాకర్రావు, టి. వెంకటస్వామి, గేరా బాబు, కోట రాఘవరావు, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాడవాడలా భోగి

**పెదనందిపాడు జనవరి 14 (ప్రభాతవార్త)** భోగి పండుగ సందర్భంగా బుధవారం వేకువ జాము నుండే వాడవాడలోని ప్రధాన రహదారుల్లో



యువత పెద్ద ఎత్తున భోగి మంటలు నిర్వహిస్తూ మైకుల హోరులో. పాటలకు చిందులు వేస్తూ ఆనంద ఉత్సవాల మధ్య వేడుకలు నిర్వహించారు. పెదనందిపాడు గాంధీ బొమ్మ సెంటర్లో గణేష్ యూత్ వారి ఆధ్వర్యంలో భోగి మంటలు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన యువత అధిక సంఖ్యలో పాల్గొని ఆనంద ఉత్సవాల మధ్య డ్యాన్సులు వేశారు. సాయంత్రం చిన్నారులకు మహిళలకు గణేష్ యూత్ వారు పలు రకాల పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.

# కోడిపందేలు,జూదం వ్యతిరేకించాలి

**రేపల్లె, జనవరి 14, ప్రభాతవార్త:** ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసే కోడి పందేలు, జూదం వంటి ఆటలను, మద్యంను వ్యతిరేకించాలని బాపట్ల జిల్లా సిఐటియు కోశాధికారి సిహెచ్. మణిలాల్ అన్నారు. బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి



కమిటీ, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఫోకస్ ఐ కేర్ వైద్యశాల, డి. పిచ్చియ్యలను కేటాయించిన బహుమతులను విజేతలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ ముగ్గులు, ఆటల పోటీల వలన ప్రజల మధ్య ఐక్యత ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్, వి. ధనమ్మ, కె. ఝాన్సీ, నాంచారమ్మ, రవికుమార్, సిహెచ్. ప్రకాష్, లక్ష్మణరావు, విజయ్‌బాబు, కె. రమేష్, వీరాంజనేయులు, అహల్య, భవాని, ధర్మరాజు, వై. నవీన్;సుదీప్తి, డి. అగస్టీన్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన పేరేచర్ల గోపి

**అమరావతి, జనవరి 14, ప్రభాతవార్త :** మండలంలోని ప్రభుత్వ అధికారులను ముఖ్య నాయకులను భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా గుంటూరు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పేరేచర్ల గోపి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సీఐ అచ్చయ్యను ఎంపీడీవో పార్వతిని, వ్యవసాయ శాఖ అధికారులను గోపి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సై నరేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పోరాటానికి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బిజెపి పార్టీ ఎల్లవేళలా వెన్నుదన్నుగా ఉండి నడిపిస్తుందని గోపి అన్నారు. అధికారులు నాయకులు సమన్వయంతో పనిచేసే ప్రజలకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. దుశ్శాలువతో సత్కరించి స్వీట్ బాక్స్ అందించారు.



# పేదలకు పండుగ సందర్భంగా తినుబండారాలు పంపిణీ

**గుంటూరు విద్య జనవరి 14 ప్రభాతవార్త :** సమాజ చైతన్య సంఘం అధ్యక్షుడు గుంటూరు పరిశుద్ధ రావు ఆధ్వర్యంలో భోగి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని అరండల పేట వైపు ఉన్న గుంటూరు రైల్వే స్టేషన్ దగ్గర పేదలకు అరిసెలు ,చక్రాలు, బూంది, యాపిల్, అరటికాయలు తదితర వస్తువులను తినుబండారా లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గుంటూరు చైతన్య, దొడ్డ శ్యాము, పొన్నూరు సుబ్రహ్మణ్యం, పులివర్తి సుబ్బారావు, ఎండి ఇలియాస్ అహ్మద్, సౌపాటి రత్నం, తెనాలి శ్యాము, బోరుగడ్డ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేమూరు శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు క్యాంపు కార్యాలయానికి వెళ్లి సమాజ చైతన్య సంఘం నాయకులు నక్క ఆనందబాబుకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు . సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ నక్క అఖిలేష్ బాబుకి ప్రత్యేకమైన శుభాకాంక్షలు అందజేశారు. ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ పేద ప్రజల ఆర్థిక సామాజిక సాంఘిక అభ్యున్నతిలో అభివృద్ధిలో పాటుపడుతున్న నక్కా ఆనందబాబు సేవలు ఎనలేని వని ఈ సందర్భంగా గుంటూరు పరిశోధన పేర్కొన్నారు.



# ఘనంగా గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం

**పెదనందిపాడు జనవరి 14 (ప్రభాతవార్త)** పెదనందిపాడు లోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో బుధవారం భోగి పండుగ సందర్భంగా గోదాదేవి రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం వెంకట తిరుమల శేష సాయి. బృందావనం విజయ్ కుమార్ లు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో రాఘవరావు. శ్రీకాంత్. మురళీకృష్ణ. వెంకట నాగ హనుమత్ ప్రసాద్ దంపతులచే అత్యంత వైభవంగా అమ్మవారు అయ్యావార్లకు తలంబ్రాలు కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ వేడుకలను తిలకించారు.



